ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

కలెక్టరేట్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు-2024 ప్రజా కళాయాత్రను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 19: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికా గుప్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు-2024 ప్రజా కళాయాత్రను జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రతి రోజు 3 గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, ఏఓ రాంమోహన్, డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా ఎన్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్,అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో స్వామి వారి కల్యాణం



కీసరగుట్ట ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం

కీసర, నవంబర్ 19: కార్తీకమాసోత్సవంలో భాగంగా కీసరగుట్టలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళవారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భాలయంలో మూలవిరాట్ స్వామివారికి ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ వేదపండితుల పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

ఉప్పల్, నవంబర్ 19 : జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్ కలిశారు. ఈ మేరకు పలు ప్రజాహిత కార్యక్రమాలు, విషయాలపై చర్చించారు. జిల్లాలో ప్రైవేట్ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ పథకంలో ఉచిత వైద్యం అందించడంలేదని, బస్తీల్లో కొత్తగా అంగన్‌వాడీలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ బిడ్జిని విస్తరించాలి



సికింద్రాబాద్‌లోని జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే మర్రి వినతి

మల్కాజిగిరి, నవంబర్ 19: రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జిని విస్తరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి ఎమ్మెల్యే వినతిపత్రం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై వాహనాల రద్దీవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని అన్నారు. ఎన్ఎండీసీ నుంచి జడ్పీటీసీ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణపనులను ఎస్ఎన్‌డీపీలో భాగంగా నిర్మించాలని, సీఆర్ఎంపీ పరిధిలోని అన్ని రోడ్లకు మరమ్మతులు చేయాలని అన్నారు. యాప్రాల్ జంక్షన్‌ను అభివృద్ధిచేయాలని, మౌలాలి మారుతీనగర్, ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించాలని అన్నారు. ఎస్‌టీపీ ప్లాంట్‌ను డిసిల్టరింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, రాముయాదవ్, అనిల్‌కిశోర్, భాగ్యనందరావు, వంశీముదిరాజ్, బాచి, శ్రీను, సయ్యద్ మోసిన్, సురేష్, జనార్దన్, ఇబ్బహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి వెంకటాపురం డివిజన్ రాజీవ్‌నగర్ బస్తీలోకి చత్రిగడ్డ ప్రహరీకి ఉన్న రంధ్రం నుంచి వరదనీరు వచ్చి కాలనీలు మునుగుతున్నాయని వివరిస్తూ ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం చత్రిగడ్డకు ఆనుకొని ఉన్న ప్రహరీకి ఉన్న రంధ్రం నుంచి వదరనీటితో పాటు పాములు, విషపురుగులు వస్తున్నాయని, దీన్ని అరికట్టడానికి కంటోన్మెంట్ అధికారులు చర్యలు తీసుకంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కంటోన్మెంట్‌కు చెందిన డ్రైనేజీ పైపులైన్ బొహర కమ్యూనిటీ శ్మశానవాటిక నుంచి వెలుతుందని, దాన్ని మళ్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశరాంరెడ్డి, అనిల్‌కిశోర్, రాముయాదవ్, సయ్యద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం

ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చబొల్లారం డివిజన్ సాయినగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పవన్‌చారి,జైపాల్ రెడ్డి, రాము, శ్రీను,కేశవరావు, అరుణ, వాసు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

శ్మశానవాటిక స్థలంలో సమస్యలను పరిశీలించి స్థానికులను అడిగి తెలుసుకుంటున్న జడ్జీ హేమంత్ కుమార్ పాటిల్, కార్పొరేటర్ శ్రీదేవి, డీసీ జగన్

చర్లపల్లి, నవంబర్ 19: చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్మశానవాటిక సమస్యలతో పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసకుంటున్నామని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని మంగళవారం శ్మశానవాటికను పరిశీలించిన అనంతరం ముంపు ప్రాంతాలైన వీఎన్‌రెడ్డినగర్, సాయినగర్, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్ జగన్, వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శ్మశానవాటికలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసేందుకుచర్యలు తీసుకుంటామన్నారు. హిందు, ముస్లిం, క్రిస్టియన్ శ్మశానవాటికను మోడ్రన్ శ్మశానవాటికగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంతాల్లో సమస్యలను శాశ్వత పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు కాలనీల్లో సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, మేడ్చల్ మార్కెట్ కమిటి డైరక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు ప్రభుగౌడ్, రాజుగౌడ్, పాండు ముదిరాజ్, విజయ్, ఆశోక్, వెంకట్‌రెడ్డి, సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి

కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి గౌడ సంఘం నాయకులతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు.

మహంకాళి నల్లపోచమ్మ ఆలయంలో పూజలు

కాప్రా, నవంబర్ 19: కాప్రా డివిజన్ కందిగూడ మహంకాళి నల్లపోచమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు కార్పొరేటర్ స్వర్ణరాజు, జిల్లా వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.వారిని శాలువాతో ఆలయకమిటీ సన్మానించింది.

లక్ష్మీనగర్ పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలి

ఘట్‌కేసర్,నవంబర్19: పోచారం మున్సిపాలిటీ కొర్రెముల ప్రాంతంలోని లక్ష్మీనగర్‌లోని పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి కాపాడాలని కాలనీ వాసులు మంగళవారం చైర్మన్ కొండల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.సర్వే నంబర్ 747,750లలో1542 గజాల పార్కు స్థలం ఉందని, దీన్ని కాలనీ వాసులకు ఉపయోగపడేలా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సతీష్‌రెడ్డి,శ్రీనివాస్,జనరెడ్డి,మహేందర్, వీరన్న,దయాకర్, శ్రీనివాస్,సత్యనారాయణ, అమర్,శ్రీకాంత్,శివ,మోహన్‌లు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ, కాలనీ వాసులు సౌకర్యార్థం పార్కు స్థలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మీనగర్ కాలనీవాసులు

ఆక్రమణల తొలగింపు

గుండ్లపోచంపల్లిలోని ప్రభుత్వ భూమిలో వెలసిన నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

మేడ్చల్ రూరల్, నవంబర్ 19: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను మంగళవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. మున్సిపాలిటీలోని ఖాజాగూడ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 30లో గల 4. 23 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ కట్టడాలను గుర్తించిన రెవెన్యూ అధికారులు సోమవారం కొన్నింటి తొలగిచంగా, మంగళవారం ఉదయమే పోలీస్ బందోబస్తుతో మున్సిపల్ అధికారుల హాహయంతో మేడ్చల్ తహసీల్దార్ శైలజ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన షెడ్లును, పశువుల దొడ్లను పూర్తి స్థాయిలో తొలగించారు. కాగా ఆక్రమణల తొలగింపుకు అడ్డ తగిలి, అధికారులతో వాగ్వివాదానికి దిగి దుర్భాషలాడిన 9 మంది ఆక్రమణదారులపై పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ ఈ తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినా, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.

నాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

14వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 19: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో రూ.21లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలలో ఏబీఏపీ అన్నదానం

ఏబీఏపీ అన్నదాన మందిరంలో అందిస్తున్న సేవలు

శామీర్‌పేట, నవంబర్ 1: అయ్యప్ప మాలాధారణ స్వాముల సౌకర్యార్థం అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ వారి సేవలను అయ్యప్ప మాలాధారణ స్వాములు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్ కోరారు. ఏబీఏపీ సంస్థ 17 సంవత్సరాలుగా శబరిమలకు వచ్చే భక్తుల కోసం 40 రోజుల పాటు మహా అన్నదాన నిర్వహిస్తున్నాని అన్నారు.ఈనెల 11 నుంచి జనవరి 20 వరకు అన్నదాన సౌకర్యం ఉంటుందన్నారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 1వ తేది వరకు తెన్‌కాశీ సమీపంలోని శాంగోటాయి వద్ద అన్నదానం జరుగుతుందని ఈ సదుపాయాన్ని మాలాధారణ స్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మేడ్చల్ జిల్లా క్యాంపు అధికారిగా సిరిశెట్టి రాజేశ్‌గౌడ్ వ్యవహరిస్తున్నాడని తెలిపారు.

సీసీ రోడ్లు,డ్రైనేజీ ఏర్పాటు చేస్తాం

మల్కాజిగిరి, నవంబర్ 19: సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం ద్వారకమై కాలనీలో డ్రైనేజీ, రోడ్లు వేయాలని కార్పొరేటర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సుబ్బయ్య, భరత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఫైనాన్స్ కమిటీ కన్వీనర్‌గా దేవసాని బాలచందర్

ఉప్పల్, నవంబర్ 19 : చిలుకానగర్‌లోని చిలుకేశ్వర హరిహర క్షేత్రం నిర్మాణ కమిటీ ఫైనాన్స్ కమిటీ కన్వీనర్‌గా దేవసాని బాలచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ దాసరి కృష్ణ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ.6 కోట్ల అంచన వ్యయంతో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఫైనాన్స్ కమిటీ కన్వీనర్‌గా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా పనులు సంపూర్ణంగా పూర్తిచేసేలా, అందరి సహకారంతో ముందుకుసాగుతామన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవధ్యక్షులు బురుగు రమేష్, సలహాదారులు శంభుప్రసాద్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కోశాధికారి పంతంగి అమృతరావు, బొడ విద్యాసాగర్, పాల్వంచ విఠల్, అంజయ్య, చంద్రయ్య, బలరాం, వాసు, స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రీ సైక్లింగ్ యూనిట్లు అత్యవశ్యకం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి, విద్యార్థులు

మేడ్చల్, నవంబరు 19: రీ సైక్లింగ్ యూనిట్ల ఏర్పాట్లు అత్యవశ్యకమని, దీన్ని గొప్ప వ్యాపార అవకాశంగా మలుచుకోవచ్చని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 'రీ సైక్లింగ్ ఆఫ్ వేస్ట్స్ ఇన్ ఎంఎస్ఎంఈఎస్' అనే అంశంపై ఎంబీఏ విద్యార్థులకు మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిచిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సైక్లింగ్ పరిశ్రమల ఏర్పాటుతో వ్యాపార వేత్తలుగా ఎదిగే అవకాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. పర్యావరణ పరంగా కూడా రీ సైక్లింగ్ యూనిట్ల ద్వారా మేలు జరుగుతుందన్నారు. మొదటి రోజు వక్తగా ఎన్ఐ ఎంఎస్ఎంఈ అసోసియేట్ ఫ్యాకల్టీ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అనుబంధంగా రీసైక్లింగ్ యూనిట్ల అవసరం ఉందన్నారు. రీ సైక్లింగ్ యూనిట్లు భవిష్యత్‌లో గొప్ప వ్యాపారం అవకాశంగా మారనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో ఆర్డినేటర్ డాక్టర్ సరిత, ఎంబీఏ హెచ్‌వోడీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

సమగ్ర సర్వేపై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, నవంబర్ 19: ఇంటింటి సర్వేను సమగ్రంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో తూంకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ఎన్యూమరేషన్ బ్లాక్ సూపర్‌వైజర్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సమగ్ర సర్వేలో సూపర్‌వైజర్ల ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వత్సలా దేవి,మమతాభాయి, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, సూపర్‌వైజర్లు,ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న స్కూల్ బస్సు

కీసర, నవంబర్ 19:స్కూల్ బస్సుకు ప్రమాదం తప్పింది. మండలంలోని చీర్యాల్‌లోని డీవైన్ గ్రేస్ స్కూల్ విద్యార్థులను ఎక్కించుకొని చీర్యాల్‌లోని స్కూల్‌కు బస్సు వస్తుంది. వర్ధన స్కూల్ సమీపం లోని కుందన్‌పల్లి చౌరస్తా ప్రాంతానికి రాగానే ప్రమాదవశాత్తు ఆ స్కూల్ బస్సు ఒక్క సారిగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. బస్సులో ఉన్న విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పింది. ఆ స్కూల్ బస్సులో సుమారు 30 మంది విద్యార్థులున్నారు. పెద్ద ప్రమాదం తప్పింది.

పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 19: పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టాప్రా) జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారని, అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా ఇంతవరకు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సార్లు తమ సమస్యలపై విజ్ఞప్తులు ఇచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన

టాప్రా ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

ఆకర్యదర్శి బాలగంగాధర్‌రావు, కోశాధికారి భగవత్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, ఆదిరెడ్డి, కమలకుమారి, నిరంజన్,నాయకులు ప్రసాద్, సమ్మయ్య, విజయకుమారి, అశోక్, నరేందర్, శంకర్‌రావు, సత్తయ్య, మోహన్‌రావు, వెంకటరాజం, అంజిరెడ్డి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌లో ఎన్‌సీసీ దినోత్సవం

ఎన్‌సీసీ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, నవంబరు 19 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఈసీలో మంగళవారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీశైలం రెడ్డి, ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో క్రమ శిక్షణ అవసరమన్నారు. ఎన్‌సీసీలో చేరడం ద్వారా విద్యార్థులు క్రమ శిక్షణ, నైతిక విలువలు అలవడుతాయన్నారు. సైన్యంలో చేరి, దేశానికి సేవ చేసే దిశగా ఎన్‌సీసీ స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ హ్యాండ్‌బుక్‌ను ఆవిష్కరించారు.

బిల్డర్ వెంకటేశ్ పై చర్యలు తీసుకోవాలని ధర్నా

ఘట్‌కేసర్‌రూరల్,నవంబర్11: తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టా పాసు పుస్తకాలు పొంది ప్లాట్లను కబ్జా చేసిన బిల్డర్ వెంకటేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఏకశిల ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం స్థానిక తహసీలార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని రెవెన్యూ పరిధి కొర్రెముల లోని సర్వే నంబర్లు 739 నుంచి 749 వరకు గల 140 ఎకరాల భూమిని 1985లో వెంచర్‌గా చేసి ప్లాట్లు విక్రయించారని పేర్కొన్నారు. 2006లో బిల్డర్ వెంకటేశ్ తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ దారిలో పట్టాదారు పాసు పుస్తకాలు పొందినట్లు వారు తెలిపారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించగా 2009లో మ్యూటేషన్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ పోలీసుల బలంతో మా ప్లాట్లలలో ఇండ్ల నిర్మాణాలు చేపడుతుండగా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. అక్రమమార్గంలో పాసు పుస్తకాలు పొందిన బిల్డర్ వెంకటేశ్‌పై చర్యలు తీసుకుని పట్టాదారు పాసు పుస్తకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మాణిక్యాల రావు, ఉపాధ్యక్షుడు శివారెడ్డి, సభ్యులు విజయసేనా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏకశిల ప్లాట్ ఓనర్లు

యువతి అదృశ్యం

ఉప్పల్, నవంబర్ 19:యువతి అదృశ్యమైంది. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రామంతాపూర్‌కు చెందిన కేశవులు కుమార్తె కవిత(20) ఇంటి వద్దనే ఉంటుంది. ఇంటి నుంచి ఈనె15న ఉదయం 11 గంటలకు ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. వెళ్లిన యువతి తిరిగి రాక పోవడంతో పలు ప్రాంతాల్లో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

మల్కాజిగిరి, నవంబర్ 19: మాలల సంహగర్జనను విజవంతం చేయాలని నాయకులు కోరారు. మంగళవారం నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఈనెల 22న నేరేడ్‌మెట్‌లో మాలల సమ్మేళనం, డిసెంబర్ 1న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సంహ గర్జనను విజయవంతం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్, అంజయ్య, కరంచంద్, కృష్ణ, జ్ఞానేశ్వర్, ఉపేందర్, శ్రీరాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

డ్రైవర్లకు సన్మానం

మేడ్చల్, నవంబరు 19: సెప్టెంబర్ నెలలో అత్యధిక ఇన్సెంటీవ్ సాధించిన కండక్టర్లు, ఇందన పొదుపు చేసిన డ్రైవర్లు, బ్రేక్‌డౌన్ లేకుండా చూసిన మెకానిక్‌లు, శ్రామిక్‌లను డిపో మేనేజర్ సుధాకర్ శాలువా, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై సంక్షేమ బోర్డు సభ్యులు కిషన్, భూంరెడ్డిలను పరిచయం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, సూపరింటెండెంట్ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ముదిరాజ్ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నేరేడ్‌మెట్: హైదరాబాద్‌లో ఈనెల 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మృత్యుకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో మండల అధ్యక్షులు చెర